క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న కేతిరెడ్డి సుప్రియ

బత్తలపల్లి: గంటాపురం గ్రామ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ ఆలయ నిర్మాణానికి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. శనివారం ధర్మవరంలోని స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు విరాళం మొత్తం అందజేశారు. కార్యక్రమంలో పోట్లమర్రి సర్పంచు అక్కిం దామోదర్, వైఎస్సార్‌సీపీ నాయకులు సాంబశివుడు, ఆలయ కమిటీ మెంబర్ మారెప్ప తదితరులు ఉన్నారు.

భక్తులతో పోటెత్తిన ఖాద్రీ ఆలయం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. కదిరి పరిసర ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఖాద్రీశుని దర్శించుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందిస్తున్న నాయకులు

ఎన్‌పీకుంట: బత్తినిగారిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త అంజన్‌రెడ్డి క్యాన్సర్‌తో గత సంవత్సరం మృతి చెందాడు. ఆ సమయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి అంజన్‌రెడ్డి పిల్లల చదువుకు సంవత్సరానికి రూ. లక్ష ప్రకారం ఐదు సంవత్సరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా శనివారం స్థానిక నాయకుల ద్వారా రూ.50,000 అందించారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, స్థానిక నాయకులు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, రెడ్డప్ప, శేఖర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

తాడిమర్రి: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శివంపల్లి గ్రామంలో శనివారం ఆయన గ్రామ కార్యదర్శి ప్రమీల, వలంటీర్లతో కలసి ఇంటింటా సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, అడంగల్ తదితర ధ్రువీకరణ పత్రాలను సచివాలయాల్లో ఉచితంగా అందిస్తారన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలో వెలసిన సూర్య చంద్ర అభయాంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి జన్మనక్షత్రం పూర్వాభద్ర సందర్భంగా పంచామృత అభిషేకం, అర్చన, వడపూజలు చేసినట్లు పూజారి రంగస్వామి తెలిపారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

ఓడీ చెరువు: రామిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖద్వారం వద్ద పురోహితులు రామ్మూర్తిశర్మ, హరీష్ శర్మ నవగ్రహ హోమం, అష్టదిగ్బాల హోమం నిర్వహించినట్లు మాజీ సర్పంచు రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం అమ్మవారికి దిష్టిబొట్టు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

స్వాగతం



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు అంగడి సోమశేఖర్‌రెడ్డి కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

యువతి ఆత్మహత్యాయత్నం

కదిరి టౌన్: పట్టణంలోని నల్లగుట్టవీధికి చెందిన కీర్తన నైల్‌పాలీస్ తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. శనివారం పోలీసులు తెలిపిన మేరకు.. నల్లగుట్టవీధికి చెందిన కీర్తన, అదే వీధిలో ఉన్న అమ్మజాన్ ఇద్దరు ఎదురెదురుగా కాపురాలు ఉన్నారు. అమ్మజాన్ భర్త సౌదీలో ఉంటున్నారు. కీర్తనతో నిత్యం ఫోన్‌లో మాట్లాడుతున్నాడంటూ అమ్మజాన్ ఆమెను తిట్టింది. దీంతో మనస్తాపం చెందిన కీర్తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో నైల్‌పాలీస్ తాగింది. పక్కింటి వారు ఆమెను కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

జన హృదయాల్లో వైఎస్సార్

కదిరి: 'మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇప్పటికీ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన మరణంలేని మహనీయుడు..' అని కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి కొనియాడారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. డాక్టర్ వైఎస్సార్ పాలనను తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. ఆయన జీవితాంశాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు సైతం వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు.

అట్టహాసంగా వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ

ఓడీ చెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో శనివారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. భారీ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల గుండెల్లో మహానేత నిలిచిపోయారన్నారు. పుట్టపర్తిని ఏపీలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లిదామోదర్‌రెడ్డి, కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్లక్రిష్టారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఆనందరెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎద్దుల వెంకటరంగారెడ్డి, యువజన కార్యదర్శి మల్లూరి క్రిష్టారెడ్డి, సర్పంచులు ఉన్నారు.

కదిరి అర్బన్: పట్నం, మల్లయ్యగారిపల్లి గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నై నగరంలోని విల్లివాకం, టీనగర్, సారిస్ ఏరియాల్లో దివ్యాంగులు, చిన్నారులకు డాక్టర్ బత్తల హరిప్రసాద్ అన్నదానం చేశారు.

ప్రజలు మెచ్చిన నాయకుడు వైఎస్సార్

పుట్టపర్తి టౌన్: మహా నేత వైఎస్సార్ ప్రజా నాయకుడని పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మి, తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, జిల్లా మెప్మా అధక్షురాలు సాయిలీల, సహకార సంఘం అధ్యక్షులు రుషీకేశవరెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, సూర్యాగౌడ్, రేగాటిపల్లి కవిత, పవన్‌కుమార్, మహిళా నాయకురాలు కవిత, మాజీ కౌన్సిలర్లు నారాయణరెడ్డి, ఈశ్వరప్ప, రాంజీనాయక్, నాయకులు సోముశేఖర్‌రెడ్డి, గంగాద్రి, చెన్నక్రిష్ణ, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు వైఎస్సార్

ఎన్‌పీకుంట: సంక్షేమ పథకాల రారాజుగా దివంగత



కదిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గుర్తింపు పొందారని ఎంపీపీ ఈటెరాము, బీసీ నేత బాలక్రిష్ణనాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీలు కొత్తరం గారెడ్డి, తిమ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, కిష్టా, శ్రీరాములు, గోవిందునాయక్, ఈశ్వర్‌నాయక్, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడలో..

నల్లమాడ: వైఎస్సార్ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పారకల రమణ, మాజీ కన్వీనర్ పారకల రామాంజనేయులు, సీనియర్ నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, సర్పంచ్ బొజ్జేనాయక్, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, అంజినాయక్, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు సభ్యులు కె.రవిచంద్రారెడ్డి, మండల యూత్ విభాగం అధ్యక్షులు కోనపల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• రెడ్డిపల్లిలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, సేవాదల్ మండల అధ్యక్షులు యర్ర సూరి తదితరులున్నారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్, బొమ్మిరెడ్డిపల్లిలో సర్పంచులు, ఎంపీటీసీలు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్‌ల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకట రమణ, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు నివాళులర్పించారు.

రైతుల పక్షపాతి వైఎస్సార్

తాడిమర్రి: రైతు పక్షపాతి వైఎస్సార్ అని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి కొనియాడారు. స్థానిక వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, మారక శివారెడ్డి, బందారు పెద్దబిలేసు, మీసాల కేశవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బాబాఫక్రొద్దీన్, హరినాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బీసాని లింగమ్మ, అశ్వర్థరెడ్డి, శ్రీనివాసులు తదితరులున్నారు.

గాండ్లపెంటలో...

గాండ్లపెంట: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని పార్టీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, జడ్పీ కో ఆప్షన్ ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, బీసీ కన్వీనర్ నరసింహాగౌడ్, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, ఆర్బీకే చైర్మన్ శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ స్ఫూర్తితో సీఎం జగన్ పాలన

బత్తలపల్లి: వైఎస్సార్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి అన్నారు. బత్తలపల్లిలో పార్టీ శ్రేణులు వైఎస్సార్‌కు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, అక్కిం దామోదర్, అక్కిం కాశమ్మ, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, సింగిల్ విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, యోగానందాచారి, బండి నాగభూషణ, కప్పల నాగన్న, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమడగూరులో...

అమడగూరు: అమడగూరు బస్టాండులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, శివశంకర్‌రెడ్డి (జెడ్పీటీసీ భర్త), టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, నక్కల చిన్నప్ప, రంగారెడ్డి, ఖాజాపీర్, మోహన్‌రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఆదినారాయణ, పెద్దప్పయ్య, వెంకటరెడ్డి, దొడ్డెప్ప, మీసాల నాగరాజు తదితరులున్నారు.

తలుపులలో..

తలుపుల: స్థానిక మూడు రోడ్ల కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జోహర్లు అర్పించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచులు సూర్యనారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, పయాజ్ అహమ్మద్, జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు, సర్పంచ్‌లు టోపీరమణ, శ్రీరామ్ రెడ్డి, షేక్షావలి, దివాన్‌వలి, వివేకానందరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

కనగానపల్లి: రైతు బాంధవుడు వైఎస్సార్ అని నాయకులు కొనియాడారు. మామిళ్లపల్లిలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. సర్పంచ్ ఓబిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రవీంద్ర, అంకే తిరుపాలు, విజయ్ కుమార్‌రెడ్డి, నాగప్ప, నాగిరెడ్డి, గోపాల్, ఓబిలేసు, వై. రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పెదయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి, ప్యాదిండిలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. న్యామద్దల రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి , సర్పంచ్ ధనశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పవన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



బుక్కపట్నం మండలంలో..

ఉపాధి పనుల వద్ద..

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో శనివారం దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను ఉపాధి హామీ పథకం కూలీలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఓబిరెడ్డి, అప్పిరెడ్డి, హేమలత, శివారెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి మండలంలో...

పుట్టపర్తి అర్బన్: పెడపల్లి, పెద్దతండా, జగరాజుపల్లి, కొట్లపల్లి, వెంకటగారిపల్లి, వెంగళమ్మచెరువు, నిడిమామిడి, చెర్లోపల్లిల్లో వైఎస్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెడపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, కన్వీనర్ నరసారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, సర్పంచ్‌లు మంగ్లీబాయి, వెంకటేషు, ఎంపీటీసీ సరస్వతీ బాయి, జగరాజుపల్లిలో అగ్రీ అడ్వయిజరీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, సతీష్‌రెడ్డి, రమణారెడ్డి, సురేంద్రరెడ్డి, మురళీధర్ రెడ్డి, నాగభూషణ, శ్రీనివాస్‌నాయక్, ఎర్రా భాస్కర్ నాయక్, తిరుపాల్‌నాయక్ తదితరులున్నారు.

తనకల్లు మండలంలో..

తనకల్లు: వంకపల్లిలో పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక ఆసుపత్రిలో రామ్‌దేశాయ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరుణ, వక్ఫ్ బోర్డు సభ్యుడు తబ్రేజ్, కో-ఆప్షన్ రహంతుల్లా, నాయకులు తిమ్మారెడ్డి, శివరాంరెడ్డి, నీజాం, చిదానందరెడ్డి, జంగమరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, పూల శీనా, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో..

రామగిరి: పేరూరు, పెద్దకొండాపురం, ఎంసీ పల్లి, నసనకోట, మాదాపురం, రామగిరి, పోలేపల్లి, కుంటిమద్ది, గంతిమర్రి పంచాయతీల్లోని గ్రామాలలో నాయకులు జయంతి జరిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, సర్పంచులు మీనుగ నాగరాజు, సిద్ధన్న, రాజేష్, చెన్నకేశవరెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు

కొత్తచెరువులో..

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువులో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళుర్పించారు. కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. పార్టీ కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సోముశేఖర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ భాస్కర్, నాయకులు రెడ్డెప్పరెడ్డి, మటన్‌శంకర్, మస్నీల నాగరాజు, పాపన్న, ఎల్లప్ప, పాదయాత్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం మండలంలో..

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం గాళికవారిపల్లిలో పార్టీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి కేక్ కట్ చేశారు. బుక్కపట్నం తేరు కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి కొత్తకోట చక్రధర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కేశప్ప, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులు గోవిందరెడ్డి తదితరులున్నారు.



కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో..



కదిరిలో కేక్ కట్ చేస్తున్న బత్తల హరిప్రసాద్

వైఎస్సార్ ఆశయసాధనకు కృషి

ధర్మవరం అర్బన్: దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని పీఆర్‌టీ సర్కిల్‌లో శనివారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వార్డు సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పుట్టపర్తి టౌన్: రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేదోడుగా నిలుస్తోందని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తచెరువు మార్కెట్ యార్డ్‌లో నియోజకవర్గంలో నూతనంగా రూ. 68 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రీ ల్యాబ్‌ను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అధికారులు, నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు లేనిదే రాజ్యం లేదని నమ్ముతూ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గానికి ఒక 68 లక్షలతో అగ్రీ ల్యాబ్ ఏర్పాటు చేశారన్నారు. గత పాలకులు రైతులకు అబద్ధపు హామీలు ఇచ్చి రైతులను నిట్టనిలువున ముంచేశారని గుర్తు చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ భర్త రెడ్డెప్పరెడ్డి, జెడ్పీటీసీ భర్త మటన్‌శంకర్, అగ్రీబోర్డు చైర్మన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులున్నారు.

'జేసీ ప్రభాకర్‌రెడ్డి మతి భ్రమించింది'

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తాడిపత్రి మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మతిభ్రమించిందని, సత్వరం చికిత్స చేయించాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక కాలేజ్ సర్కిల్‌లో మతిస్థిమితం లేని గాడిదకు చికిత్స చేయిస్తున్నట్లుగా వినూత్నంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ఉన్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై అసత్య ప్రచారాలు చేయడం బాధ కల్గించిందన్నారు. పిచ్చివాడిలా మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డికి మతిస్థిమితం లేని గాడిదకు తేడా తెలియాలని ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఈడిగ వినయ్‌తేజ్‌గౌడ్, దుర్గాప్రసాద్, హరి, కార్తీక్, సూర్య, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం

ధర్మవరం: చేనేత వ్యాపారులంతా ఐక్యతగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని పలువురు చేనేత వ్యాపారులు తెలిపారు. పట్టణంలోని శమీనారాయణస్వామి దేవాలయంలో శనివారం శిల్క్‌హౌస్ యజమానులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. అప్పు ఇచ్చినా కూడా వారి చేతిలో అవమానపడే పరిస్థితులు ధర్మవరం పట్టుచీరల వ్యాపారులకు రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని తెలిపారు. ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని ఏ సమస్య వచ్చినా పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ధర్మవరం పట్టుచీరల వ్యాపారులపై దాడికి నిరసనగా సోమవారం నుంచి వారం పాటు ధర్మవరంలో శిల్క్‌హౌస్‌లు బంద్ చేయాలని నిర్ణయించారు. విజయవాడకు వెళ్లి అవినాష్‌గుప్త షాపు వద్ద ధర్నా నిర్వహించాలన్నారు. సోమవారం ఘటనపై డీఎస్పీకి వినతి పత్రం అందించాలని తీర్మానించారు.

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



ఉద్యోగాలు సాధించిన వారితో నిర్వాహకులు

ధర్మవరం అర్బన్: మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చిందని శ్రీసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా తెలిపారు. పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు 560 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. టెక్ మహీంద్ర, కాన్సన్‌ట్రిక్స్, స్టార్ హెల్త్, ముత్తూట్ ఫైనాన్స్, ముత్తూట్ ఫిన్ క్రాప్, కోడ్‌వర్క్స్, సేవర్ సైట్స్, డబ్ల్యూఎన్ఎస్ తదితర కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల్లో 204 మంది ఎంపికైనట్లు కరస్పాండెంట్ చాంద్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌లు డాక్టర్ సుబ్బారావు, అక్రమ్, ప్రిన్సిపల్ ఫణికుమార్, మల్లికార్జున, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

యాడికి: రాయలచెరువులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన రంగన్న కుమారుడు చంద్రశేఖర్ తన బైక్‌పై గుత్తి నుంచి యాడికికి బయలుదేరాడు. రాయలచెరువులోని గుత్తి రహదారిపై మలుపు వద్ద బైక్, తాడిపత్రి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ఢీకొన్నాయి. ఘటనలో చంద్రశేఖర్ కాళ్లు, తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏఎస్ఐ ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రుడిని 108 ద్వారా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



రామ్(ఫైల్)

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పుట్లూరు రైల్వే ట్రాక్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అంతు రామ్(20) 20 రోజుల కిందట కూలీ పని చేసుకునేందుకు ఇక్కడి వచ్చాడు. శుక్రవారం అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అన్నీ తామై అంత్యక్రియలు

పుట్టపర్తి టౌన్: కేరళ రాష్ట్రం నుంచి మురళీధరన్ (54) ఉచిత వైద్యం కోసం పుట్టపర్తి సత్యసాయి సూపర్ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చారు. పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందారు. మృతదేహాన్ని వారి రాష్ట్రానికి తీసుకొని పోవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఖిద్మత్ ఎఖల్క్ సొసైటీ సభ్యులను ఆశ్రయించారు. వారు అన్నీతామై కర్ణాటకనాగేపల్లి శ్మశాన వాటికలో వారి సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

నేడు కంటి వైద్య శిబిరం

కనగానపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం దాతల సహకారంతో కడప పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ అంకే అశోక్ తల్లి అంకే పుల్లమ్మ జ్ఞాపకార్థం శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

నేడు బత్తలపల్లిలో వీహెచ్‌పీ సమావేశం

బత్తలపల్లి: మండల కేంద్రంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి గోసాయి హరిప్రసాద్ పేర్కొన్నారు. కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో బజరంగదళ్ ప్రాంత సంయోజక్ ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరువుతున్నట్లు తెలిపారు.

నాణ్యమైన విద్య అందించాలి

గాండ్లపెంట: ఆర్డీటీ సీబీటీ (కమ్యూనిటి బేస్డ్ టీచర్)లు నాణ్యమైన విద్య అందించాలని ఆర్డీటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహనమురళి పేర్కొన్నారు. స్థానిక ఆర్డీటీ ఏరియా కార్యాలయంలో శనివారం ఏటీఎల్ కృష్ణా ఆధ్వర్యంలో ఆర్డీటీ పాఠశాలల్లో పనిచేసే 32 మంది సీబీటీల వేతనాల పంపిణీ కార్యక్రమంలో డైరెక్టర్, ఆర్డీ శాంతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డైరెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లల చదవు కోసం ఆర్డీటీ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ అప్పట్లోనే ఏర్పాటు చేసిన గ్రామ స్వరాజ్య నిధితో వచ్చే వడ్డీని సీబీటీలకు వేతనాలుగా అందించామన్నారు. గాండ్లపెంట, ఎన్‌పీకుంట పరిధిలో పనిచేసే 32 మంది సీబీటీలకు ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేల చొప్పున ఏడాది వేతనం రూ.11.52 లక్షలను చెక్కు రూపంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది నారాయణ, సీఓ లక్ష్మన్న, సిబిటీలు గణేనాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

చెన్నేకొత్తపల్లి: స్థానిక మండల కేంద్రంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. బసంపల్లిలో పని చేస్తున్న బాబయ్య, సీకేపల్లి కృష్ణ మోహన్‌లు బదిలీపై వెళ్లారు. వీరిని ఏపీటీఎఫ్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు నాగభూషణ, శివయ్య, ఓబిలేసు, శంకరనారాయణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై అవగాహన

నల్లచెరువు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్లతోటలు మంజూరైన మండలంలోని పలు గ్రామాల రైతులకు శనివారం ఎంపీడీఓ శకుంతల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పండ్ల మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులకు కలిగే ప్రయోజనాలను సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్‌వైజర్లు వీరారెడ్డి, రవికుమార్‌రెడ్డి, ఏపీఓ మంజుల, ఈసీ బాలు నాయక్, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

108 వాహన సేవ ప్రారంభం

ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలో శనివారం 108 నూతన వాహనాన్ని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇందుకూరి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇది వరకూ పనిచేస్తున్న వాహనం పాతది కావడంతో ప్రభుత్వం విజయవాడ నుంచి కొత్త వాహనాన్ని తెప్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో 108 సిబ్బంది మల్లేసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.